# TELUGU

**(Second Language)**

***Maximum Marks : 80***

***Time Allowed : Three Hours***

---

***Answers to this Paper must be written on the paper provided separately.***

*You will **not** be allowed to write during the first **15** minutes.*

*This time is to be spent in reading the question paper.*

***The time given at the head of this Paper is the time allowed for writing the answers.***

---

*This paper comprises of two Sections; **Section A** and **Section B.***

*Attempt **all** the questions from **Section A**.*

*Attempt **four** questions from **Section B**, answering at least **one** question each from the **two** books you have studied and **any two** other questions from the same books that you have compulsorily chosen.*

*The intended marks for questions or parts of questions are given in brackets [ ].*

---

## SECTION—A (40 Marks)

*Attempt **all** questions from this section.*

**Question 1**

Write a short composition in **Telugu** of approximately **250** words on any **one** of the following topics :— [15]

ఈ క్రింది విషయములలో ఏదైనా ఒక దానిని గూర్చి సుమారు **250** పదములతో తెలుగులో ఒక సంక్షిప్త వ్యాసమును వ్రాయుము :—

(i) నేటి కాలంలో రోజురోజుకీ వాతావరణం కలుషితమైపోతుంది. దీనికి గల కారణములను వివరిస్తూ, కాలుష్య నివారణకు ప్రజలు మరియు ప్రభుత్వము చేపట్టవలసిన చర్యలకు సూచనలిస్తూ ఒక వ్యాసమును వ్రాయుము.

(ii) మనుషులకు అసలైన ఆస్తులు బంధుత్వమా? ధనమా? చర్చిస్తూ చర్చాత్మక వ్యాసమును వ్రాయుము.

(iii) మీ నాన్నగారికి ఉద్యోగ రీత్యా వేరే ఊరికి బదిలీ అయింది. ఆ కారణంగా నీవు మీ నాన్నగారికి బదిలీ అయిన ఊరి పాఠశాలలో చేరావు. అక్కడ నీ మొదటి రోజు అనుభవాలను తెలుపుతూ చక్కని వ్యాసమును వ్రాయుము.

(iv) "దురాశ దుఃఖమునకు చేటు" ఈ సామెత ఆధారంగా ఒక సంఘటనను గానీ, ఒక కథను గానీ వ్రాయుము.

---

**This Paper consists of 12 printed pages.**



Downloaded From www.icseboard.org

(v) ఈ క్రింది చిత్రమును బాగా పరిశీలింపుము. ఆ చిత్రములోని అంశమును గూర్చి నీకు తోచిన కథను గానీ, వ్యాసమును గానీ నీ సొంత మాటలలో వ్రాయుము.



**Question 2**

Write a letter in **Telugu** in approximately **120** words on any **one** of the topics given below :— [7]

ఈ క్రింది విషయములలో ఏదైనా ఒక దానిని గూర్చి సుమారు **120** పదములతో తెలుగులో ఒక లేఖను వ్రాయుము :—

(i) నీ పుట్టిన రోజు కానుకగా మీ బాబాయి నీకు ఒక కుక్క పిల్లను బహుమతిగా పంపుతానన్నారు. నీకు ఎటువంటి కుక్కపిల్ల కావాలి, దాని బాగోగులు ఎలా చూచుకుంటావో వివరిస్తూ మీ బాబాయిగారికి ఒక లేఖను వ్రాయుము.

(ii) మీరు నివసిస్తున్న ప్రాంతములో త్రాగునీటికై అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటిని వివరిస్తూ మంచినీటి సౌకర్యం కల్పించమని కోరుతూ మునిసిపల్ కమీషనరు (Municipal Commissioner) గారికి లేఖను వ్రాయుము.

Downloaded From www.icseboard.org

**Question 3**

Read the passage given below and answer in **Telugu** the questions that follow, using your own words as far as possible :—

ఈ క్రింది విషయమును చదివి బాగుగా అర్థం చేసుకొని సాధ్యమైనంతవరకు నీ సొంత మాటలలోనే క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములు వ్రాయుము :—

సత్యసంధతలో ఆదర్శవంతమైనవాడు, మానవాళి అంతటికి మార్గదర్శకుడు హరిశ్చంద్రుడు. హరిశ్చంద్రుడి కథ మార్కండేయ పురాణంలో ఉంది. త్రిశంకుడి కుమారుడు హరిశ్చంద్రుడు. సూర్యవంశపు రాజులలో సుప్రసిద్ధుడు. ఆయన భార్య చంద్రమతి. కుమారుడు లోహితాస్యుడు.

ఒకనాడు ఇంద్రసభలో భూలోకంలో సత్యం తప్పక పలికేవారు ఎవరున్నారు? అని ఇంద్రుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా వశిష్ఠుడు వెంటనే హరిశ్చంద్రుడు ఉన్నాడని చెప్పాడు. కానీ విశ్వామిత్రుడు లేచి తాను హరిశ్చంద్రునిచేత అసత్యం పలికిస్తానని చెప్పి భూలోకానికి వచ్చి హరిశ్చంద్రుని అనేక పరీక్షలకు గురిచేస్తాడు.

విశ్వామిత్రుని పరీక్షలలో భాగంగా సత్యానికి కట్టుబడిన హరిశ్చంద్రుడు అసత్యం పలకక పోగా, తన సర్వస్వం అనగా, రాజ్యం, ధనం పోగొట్టుకున్నాడు. అటువంటి సమయంలో విశ్వామిత్రుడు హరిశ్చంద్రుని వద్దకు వచ్చి తాను ఒక యజ్ఞం తలపెట్టానని ఎంతో ధనం అవసరం అవుతుందనీ, ఆ ధనం కావాలని అడిగాడు. అప్పుడు హరిశ్చంద్రుడు తాను ఆ ధనం ఇస్తానని వాగ్దానం చేసెను. కానీ కొంత సమయం గడువు కావాలని అడిగాడు.

అందుకు అంగీకరించిన విశ్వామిత్రుడు ధన సంపాదనకై బయలుదేరుతున్న హరిశ్చంద్రునితో తనకు రావలసిన ధనం వసూలు చేయడానికి తన శిష్యుడైన నక్షత్రకుని పంపుతాడు. ఇతడు హరిశ్చంద్రుని ఎన్నెన్నో కష్టాలుపాలు చేస్తాడు. చివరకు హరిశ్చంద్రుడు తన భార్య, బిడ్డలను అమ్మి ఆ వచ్చిన సొమ్మును శిష్యుడికి అందజేస్తాడు. అయినా కూడా అప్పు తీరలేదు. అప్పుడు శిష్యుడు "సొమ్ము ఇస్తానని అనలేదు" అనే ఒక్క అసత్యం పలుకు చాలు నేను వెళ్ళిపోతాను అని హరిశ్చంద్రుడితో అంటాడు. కాని హరిశ్చంద్రుడు అందుకు ఒప్పుకోకపోవడంతో



Downloaded From www.icseboard.org

చివరకు విశ్వామిత్రుడు హరిశ్చంద్రుడు సత్యవాక్య పరిపాలకుడు అని అంగీకరించి తాను ఓడిపోయినట్లు ఒప్పుకుంటాడు. దేవతలంతా హరిశ్చంద్రునిపై పుష్పవృష్టి కురిపిస్తారు. ఇలా హరిశ్చంద్రుడు సర్వ మానవాళికి ఆదర్శ పురుషుడయ్యాడు. సత్యనిరతిని తప్పని హరిశ్చంద్రుడు "సత్య హరిశ్చంద్రు''నిగా పేరుగాంచాడు.

ప్రశ్నలు :—

(i) హరిశ్చంద్రుని కథ ఎక్కడ ఉంది? అతని తండ్రి, భార్య, కుమారుని పేర్లు ఏమిటి? [2]

(ii) ఏ ప్రశ్నకు వశిష్ఠుడు, హరిశ్చంద్రుని పేరు చెప్పాడు? అందుకు ఎవరు, ఏమన్నారు? [2]

(iii) విశ్వామిత్రుడు హరిశ్చంద్రుని వద్దకు వచ్చి ఏమడిగాడు? [2]

(iv) విశ్వామిత్రుని శిష్యుడు ఎవరు? అతడు హరిశ్చంద్రునితో ఏమన్నాడు? [2]

(v) సర్వ మానవాళికి ఆదర్శ పురుషుడైనవారు ఎవరు? ఎందుకు? [2]

**Question 4**

Answer the following according to the instructions given below :—

(i) క్రింది గీత గీసిన పదాలకు సరియైన పర్యాయ పదాలు గుర్తించి వ్రాయండి:— [8]

(1) శ్రీరాముని <u>తండ్రి</u> దశరథుడు.

(a) మామ, తాత

(b) బాబాయి, తండ్రి

(c) నాన్న, పిత

(d) తాత తండ్రి, తల్లీతండ్రి

(2) రాజులు యుద్ధములలో <u>గుఱ్ఱములను</u> ఉపయోగించేవారు.

(a) గజము, లేడి

(b) సింహము, సింగము

(c) వాయసము, కాకి

(d) అశ్వము, హయము



Downloaded From www.icseboard.org

(ii) క్రింది గీత గీసిన పదాలకు సరియైన వ్యతిరేక పదములను గుర్తించి వ్రాయండి:—

(1) ఐకమత్యమే మహాబలం.

(a) ఏక మత్యము

(b) ఒక మత్యము

(c) ఇక మత్యము

(d) అనైక మత్యము

(2) జవహర్‌లాల్ నెహ్రూ శాంతి దూతగా పేరుపొందారు.

(a) సద్గతి

(b) నిదానం

(c) అశాంతి

(d) అప్రియము

(iii) క్రింది గీత గీసిన పదాలకు సరియైన విడదీసిన పదాలను గుర్తించి వ్రాయండి:—

(1) మా తాతగారు ప్రతిరోజు దేవాలయమునకు వెళ్తారు.

(a) దవె + ఆలయము

(b) దవి + ఆలయము

(c) దేవ + ఆలయము

(d) దే + ఆలయము

(2) పరులమేలు కోరేవారు సజ్జనులు.

(a) సజ్జ + నులు

(b) స + జ్జనులు

(c) సజ్జను + లు

(d) సత్ + జనులు



Downloaded From www.icseboard.org

(iv) క్రింది గీత గీసిన పదమునందలి అక్షర దోషాన్ని కనిపెట్టి, క్రింది వాటిలో సరియైన సమాధానాన్ని గుర్తించి వ్రాయండి:—

(1) ఈ పుస్తకం ఖరీదు కేవళం ఒక రూపాయి మాత్రమే.

(a) కేపలం

(b) కపలం

(c) కేవాళం

(d) కెపలం

(2) పాఠశాలకు గందాలయం హృదయం వంటిది.

(a) గదంలాయం

(b) గంధలయం

(c) గదాలయం

(d) గ్రంథాలయం

**SECTION—B (40 Marks)**

*Questions from only two of the following textbooks are to be answered.*

*Attempt **four** questions from this section.*

*You must answer at least **one** question from each of the **two** books*

*you have studied and any **two** other questions from the same books that you have chosen.*

**పద్య కదంబము (పద్య భాగము)**

**PADYA KADAMBAMU (POETRY)**

**Question 5**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది పద్యమును చదివి, క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములు వ్రాయుము :—

"నిన్నటి ధర రెండింతలు పెరిగింది ఈ ఉదయం
మొన్నటి ధర మూడింతలు పెరిగిందీ సాయంత్రం
అన్నింటి ధర పెరిగినా, నేనంటాను
ధర పెరుగని సరుకొకటే - మానవ ప్రాణం''

నేనంటాను - దాశరథి కృష్ణమాచార్య

Nenantanu – Dasarathi Krishnamacharya

Downloaded From www.icseboard.org

(i) పై పద్యమునకు భావం వ్రాయండి. [3]

(ii) మానవ ప్రాణానికి ధర ఎందుకు పెరగలేదని కవి అనుకున్నాడు? [3]

(iii) దాశరథి కృష్ణమాచార్యగారి ఊరేది? ఆయన చేసిన రెండు రచనలను పేర్కొనుము. [2]

(iv) క్రింది పదములకు అర్థములు వ్రాయుము. [2]

(a) ధర

(b) సరుకు

**Question 6**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది పద్యమును చదివి, క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము :—

నీవు నా దాయతోఁగూడి నీచ బుద్ధి!
బుద్ధి సెప్పెదు నాకుఁ దమ్ముఁడవె నీవు?
కడఁగి నీ మంత్రులును నీవుఁగంటి లోని
నెరసు సరవిగ నున్నారు నిశ్చయముగ.

- ఆతుకూరి మొల్ల - హితోపదేశము

Aathukuri Molla – Hithopadesamu

(i) రావణుడు విభీషణుని ఏమని దూషించెను? [3]

(ii) శ్రీరాముని బలం గురించి విభీషణుడు రావణునితో ఏమన్నాడు? [3]

(iii) మొల్ల తండ్రి పేరేమిటి? ఆమె ఎవరి భక్తురాలు? [2]

(iv) క్రింది పదములకు అర్థములను వ్రాయుము. [2]

(a) జాణ

(b) వార్ధి



Downloaded From www.icseboard.org

**Question 7**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది పద్యమును చదివి, క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము :—

"జనులకు నొడఁబాటగువిధ,
మున నడుచుచు లోకనింద్యముల నుడుగుచు మీఁ
దని యొకని కలిమి కులుకక
మనుజులతో బొంది పొసగి మను టొప్పు నృపా!."

- విదురనీతి - తిక్కన సోమయాజి

– Viduraneethi – Tikkana Somayaji

(i) విదురుని అభిప్రాయం ప్రకారం రాజైనవాడు ఎట్లా ఉండాలి? [3]

(ii) ఎవరెవరికి నిద్రపట్టదని విదురుడు ఎవరికి చెబుతున్నాడు? [3]

(iii) తిక్కన తన రచనలను ఎవరెవరికి అంకితమిచ్చాడు? [2]

(iv) క్రింది పదములకు అర్థములు వ్రాయుము. [2]

(a) సుమానుషములు

(b) ప్రెగ్గడ

## గద్య కదంబము (గద్య భాగము)
## GADYA KADAMBAMU (PROSE)

**Question 8**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు తెలుగులో సమాధానములను వ్రాయుము :—

అత్తఱి అందఱును ప్రయాణ కార్యక్రమమును నిలిపివైచి తమ ప్రభువు యొక్క స్వాస్థ్య విషయమందే దృష్టిని నిలిపి, అతనికి ఆరోగ్యము కలుగుటకై పరిపరి విధముల ప్రయత్నములు చేయ దొడంగిరి.

రిక్త హస్తములు - విద్యా ప్రకాశానందగిరి స్వామి

Rikta Hastamulu – Vidya Prakashanandagiri Swami

(i) అలెగ్జాండరు ఆరోగ్య విషయమై మంత్రులు ఏమి చేశారు? [3]

(ii) అలెగ్జాండరు చెప్పింది విని, మంత్రులు ఏమనుకున్నారు? [3]

(iii) విద్యా ప్రకాశానందగిరి స్వామి అసలు పేరేమిటి? వారెప్పుడు గురుకులవాసం చేశారు? [2]

(iv) అలెగ్జాండరు తెలుసుకున్న, తెలియచేసిన సత్యమేమి? [2]

Downloaded From www.icseboard.org

**Question 9**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు **తెలుగులో** సమాధానములను వ్రాయుము :—

"అసలు మా నరసయ్య మామ ప్రశ్నలవాహిని ఏనాడూ వట్టిపోని జీవనది లాంటిది. బోజరాజును చూడగానే కవిత్వం పుట్టుకొచ్చినట్లు దూరం నుంచీ నా ముఖాన్ని చూడగానే అతడికి ఓ ప్రశ్న చటుక్కున స్ఫురిస్తుంది."

ఉగాదులూ, ఉషస్సులూ - మధురాంతకం రాజారాం

Ugadulu, Ushassulu – Madhurantakam Rajaram

(i) నరసయ్య మామ ప్రశ్నలెలా ఉంటాయి? [3]

(ii) కవిగారి వసంతకాల వర్ణనను వివరించండి. [3]

(iii) రాహవు ఎలాంటివాడు? [2]

(iv) మధురాంతకం రాజారాంగారు ఎప్పుడు, ఎక్కడ జన్మించారు అతని మరణకాలమేది? [2]

**Question 10**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు **తెలుగులో** సమాధానములను వ్రాయుము :—

నిజంగానే ఆంజనేయుడు సూర్యుని మింగితే లోకం అంధకారమై గతిని తప్పగలదని దేవేంద్రుడు సూర్యుని రక్షణ కొచ్చి, ఆ బాలవీరునిపై వజ్రాయుధాన్ని ప్రయోగించాడు. ఆంజనేయుడు కుడి దవడ ఆ ప్రయోగానికి పగిలింది. వాయుదేవునికి కోపం వచ్చింది. ఒక కొండ గుహలో దాక్కొన్నాడు. ప్రపంచం తల్లడిల్లింది.

సీతాన్వేషణ - పడాల రామారావు

Seethanveshana – Padala Ramarao

(i) ఆంజనేయుని చిన్నప్పుడు ఏం జరిగింది? [3]

(ii) ఆంజనేయుడు గొప్ప శక్తిమంతుడు ఎలా అయ్యాడు. [3]

(iii) పడాల రామారావుగారి ఇంటి పేరేమి? ఆయన వ్రాసిన రెండు రచనలేవి? [2]

(iv) జాంబవంతుడు హనుమంతుని ఎలా ప్రోత్సహించాడు? [2]



Downloaded From www.icseboard.org

## గణపతి - చిలకమర్తి లక్ష్మీ నరసింహం

## GANAPATHI – CHILAKAMARTHI LAKSHMI NARASIMHAM

**Question 11**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు **తెలుగులో** సమాధానములను వ్రాయుము :—

కుంభకర్ణుడు బ్రహ్మదత్త వర ప్రసాదమున షణ్మాస పరిమితమైన నిద్రఁ చెందగలిగె, గణపతి యే దేవతా ప్రసాదము లేకయే నిద్ర విషయమున సంత ప్రజ్ఞావంతుడయ్యె. కావున నిరువురిలో గణపతియే యొకవాసి గొప్పవాఁడని మనము నిశ్చయింపవచ్చును.

(i) గణపతి నిద్రకు, కుంభకర్ణుని నిద్రకు గల భేదమేమి? [3]

(ii) ఎందువలన గణపతి బడి వట్టిదయ్యెను ? [3]

(iii) గణపతికున్న అపవాదులేవి? [2]

(iv) గణపతిని ఎవరు, ఏ వేషమును గట్టుమని ఆజ్ఞాపించిరి? [2]

**Question 12**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు **తెలుగులో** సమాధానములను వ్రాయుము :—

కాశిలోని సత్రములలో యథేచ్ఛముగ భోజనము జరుగును. కానీ వివాహము నిమిత్తము కావలసిన కన్య దొరకదని యతని కెవ్వరో చెప్పి పునహ పట్టణమందు, తెనుఁగు బ్రహ్మణుల మీఁద నాదర మెక్కువ గల దక్కడికిఁ బొమ్మని హితోపదేశము చేసిరి.

(i) పాపయ్య పునహకు ఎందుకు ప్రయాణమయ్యెను? [3]

(ii) పాపయ్య భార్య పిచ్చమ్మ తన కుమారుడికి ఎందుకు ఉపనయనము చేయాలని సంకల్పించెను? [3]

(iii) ఎందుకు గంగాధరుడు ఒక చిన్న ఇల్లు ఏర్పరుచుకొన్నాడు? [2]

(iv) పాపయ్య తన పెండ్లి నిశ్చయము ఎంతకు చేసుకున్నాడు? [2]

Downloaded From www.icseboard.org

**Question 13**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు **తెలుగులో** సమాధానములను వ్రాయుము:—

అప్పుడు గణపతి కోపావేశమున నిజముగ నొడలు మరచిపోయి, యాబాలకులలో నొక్కబక్కవాడిని బట్టుకొని చెయినొచ్చువరకు చరువులు చరచి, క్రింద బడవైచి, కాలితో త్రొక్కి నా బడిలోనుండి లేచిపో వెధవాయని యరుగు మీద నుండి రెండు కాళ్ళు పట్టుకొని క్రిందికి లాగెను.

(i) గణపతి కోపావేశమునకు కారణమేమి? [3]

(ii) గణపతిని ఏడిపించదలచి మిగిలిన బాలురు ఏమి చేసిరి? [3]

(iii) దెబ్బలు తిన్న బాలుడు ఏమి చేసెను? [2]

(iv) గణపతి ఆ ఆపద తప్పించుకొనుటకు ఏమి చేసెను? [2]

**విష్ణు శర్మ ఇంగ్లీషు చదువు - సి.ఎస్. రావు (నాటకము)**

**VISHNU SHARMA ENGLISH CHADUVU - C.S. RAO (DRAMA)**

**Question 14**

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు **తెలుగులో** సమాధానములను వ్రాయుము:—

"అయితే మహాకవికి ఏకాంతం దొరికిందన్న మాట. మంచి సమయానికి వచ్చాను. ఇంతకీ ఏమన్న రాయబోతున్నారా?"

(i) నిద్రాదరిద్రుని గురించి విశ్వనాథ సత్యనారాయణ ఏమని చెప్పారు? [3]

(ii) పట్టణ టౌనుహాలులో మీటింగు ఏ విధంగా ఉంటుందని విశ్వనాథవారు అన్నారు? [3]

(iii) బి.సి (B.C) అంటే ఏమిటి? తెలుగులో ఎవరి కాలాన్ని బి.సి అంటారు? [2]

(iv) స్వర్గలోకంలో ఉన్న దేవతాస్త్రీల పేర్లను తెల్పండి. [2]



Downloaded From www.icseboard.org

## Question 15

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు **తెలుగులో** సమాధానములను వ్రాయుము :—

''ఔను విష్ణుశర్మ! స్వర్గలోక పాలన సవ్యంగా సాగాలంటే రానురానూ ఈ ఆంగ్ల భాష అవగాహన అత్యంత ఆవశ్యకమనిపిస్తోంది.''

(i) విష్ణుశర్మ గారికి వీరేశలింగం పంతులుగారిపై కోపం కలుగుటకు కారణమేమి? [3]

(ii) ఇంద్రుడు ఎవరెవరిని ఏమని చెప్పి భూలోకానికి పంపాడు? [3]

(iii) బాల్య దశ లేనిది ఎవరికి? బాలల కొరకు ఎవరు రచనలు చేశారు? [2]

(iv) పంచతంత్ర గ్రంథమును ఎవరెవరు తెనిగించారు? [2]

## Question 16

Read the extract given below and answer in **Telugu** the questions that follow :—

ఈ క్రింది వాక్యములను చదివి, క్రింది ప్రశ్నలకు **తెలుగులో** సమాధానములను వ్రాయుము :—

"రాక వంటింట్లోనే కూర్చుండి పోతానా ఏమిటి అవతల మీరు కూరలు తరిగి పెడుతుంటేనూ - నిన్న రాత్రి బాగు చేసి సిద్ధం చేసిన అరటి పువ్వుని పొయ్యి మీద పడేసి వస్తాను."

(i) కూరగాయలు తరుగుతూ విశ్వనాథవారు తనలో తాను ఏమనుకున్నారు? [3]

(ii) "టిక్కట్టు రూపాయి అని సభ ఏర్పాటు చెయ్" అన్న తిక్కన మాటలకు విశ్వనాథవారు ఏమని బదులిచ్చారు? [3]

(iii) సభలో పోగైన డబ్బులతో విశ్వనాథవారు ఏమేమి కొన్నారు? [2]

(iv) సంస్కృతమైన భాష అంటే ఏమిటి? అట్టి భాష ఏది? [2]

Downloaded From www.icseboard.org